# అబ్బా! ఎంత ఆనందకరమయి వున్నది ఈ కాళరాత్రి

## కాళరాత్రి

ఆకాళరాత్రి :—

నాలుగువైపులా నల్లటి నాలుకలు చాచుకుని భయంకర మహాభూతంలా వుంది.

ఆమె వక్షస్థలంపైన కాబోలు! 'దగధగ' మంటూ నిప్పు దిక్కులెగ బ్రాకుతూంది.

నిశ్శబ్దమగు ఆసమయంలో పదధ్వనే హడలు పుట్టిస్తూంది.

వికృతంగాను, భయం గొల్పేవిగాను వినవస్తున్నాయి ఏవో అరుపులు.

దూరాన్న కొండలు, చెట్లు దట్టంగా ఒక్కటై 'దారి మరిలేదం'టున్నాయి.

మధ్య నేవో గొరవిదెయ్యాలు కాబోలు తమకే సంచారయోగ్యమన్నట్టు స్వేచ్ఛావిహారం సాగిస్తున్నాయి.

ప్రక్క ప్రవాహము చావుమోత లేస్తూ, ఎవర్నైనా చవిమాడాలంటూంది. గండశిలలకు తాకినప్పుడా చప్పుడు 'మట్టిపాలు చేస్తానం'టూంది.

ఎక్కడినుండో ప్రమాదస్థితిలో రక్షింపవేడుతూ ఎవరో కేక వేస్తున్నారు.

ఒక్కడునూ అగుబడలేదు రోడ్డు మీద.

నిన్నెవరైన 'తలమొత్తుతే, ఏంచేస్తావు?' అంటూ ప్రశ్నాకృతిలో వుంది ప్రకృతి.

అన్నీ ఏకమై మంటలుపుటాయా అన్నట్టున్నాయి విద్యుద్దీపాలు.

నీడ ముందుకూ వెనకకూ చిన్నదీ పెద్దదీ అవుతూ రూపులేకుండా 'ఫే'డవుతూ జీవితధోరిణ్ణి చూపుతూంది.

చెట్లు భూతాల్లా మెడలువాల్చుకుని, జుత్తు విరబోసుకుని, 'ఊరుకున్నాంగానీ!' అంటున్నాయి.

పగలు ప్రపంచమంతా ఎంతఆనందపడినా రాత్రి మా ఆజ్ఞ వినాల్సిందే! అంటూ మాఆజ్ఞ తిరస్కరించిన మీబోంట్లు బ్రతికేదెన్నాళ్లు? అనే ధిక్కారము వినవస్తూంది.

అబ్బా! ఈకాళరాత్రి ఎంతభయంకరంగావుంది!

* * *

ప్రపంచాన్ని తలక్రిందుల చేయగలిగే తల వుందోలేదోకూడ తెలియకుండా చేస్తూంది.

మేమంతా యిప్పటే గానీ కూడలేము. మమ్మల్ని ఇంతవరకు వేరుచేసే మీకోరికకేమనాలి? అని ప్రశ్నిస్తున్నాయి తారలు.

నానాలుక ఎన్నోరూపాలు పొందుతుంది. ఎంతో ఆనందాన్ని పొందుతారు, ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తారు.

వారికి నేనిప్పుడగుబడితే ఏమనుకుంటారు అని రజని మొరపెట్టూంది.

నీకుతోడై వుండిపోయింది నేనే అంటూ అప్పుడప్పుడు పరాకు చెప్తూంది ఓ పక్షిరాజము.

పాంథులకు సహాయపడి పరమానందము వారికి ప్రసాదించి, పవిత్రత గాంచేనన్ను; నాసుందరనాట్యవిన్యాసములకు లోలులయ్యే నాపాంథబాంధవులు నన్ను చూచి దూరమౌతారు. నన్ను తేరిచూడ భయపడుతారు.

ఎంతటి పాపంచేశాను. అంటూ మనస్సేమిపోక కలవరపడే నదీసుందరి మూలుగు, మధ్యజీవితాంతమునకై మనక్షోభపడే 'దభీ' శబ్దాలు వినిపిస్తున్నై.

కూడుగుడ్డ లేకపోయినా ఏదోదొరకవచ్చుననే ఆశతో అన్నీమరచేవాడికి ఎంతబాధ కల్గిస్తూందిరా ఈరాత్రి! అనే అనాథజీవులు రోదనలు చేస్తున్నారు.

సర్వాంగములు శుభకళలతో శోభిల్లి సౌందర్యమూర్తినై అసమాన ఆశీస్సులనందే నాకు వైధవ్యంలా ఏంటి ఈనల్ల చీర? నన్నుచూచి తొలగిపోయే వీరేనా నా ఆరాధకులు అని దూరాన్న తొందరగబోయే పెద్దన్నల పలకరిస్తూంది ప్రకృతి.

పగలెక్కడా బత్యాలు కిట్టనందున తాపత్రయ పడుతున్నారు ఎర్రరోగులు.

నిన్ను ఊరికే పోనివ్వక అందరూ ముఖాల్నిచూపి ఆదరించేవారు. ఏరీ? నిన్ను నువ్వే ఆరాధన అంటూంది ఆత్మ.

నిలకడగావుండక దేనికో లోబడిపోయి రూపులో మార్పు చెందుతూంది నీడ.

తమకాంతి ప్రసరింపచేసి, ఇంతవస్తు

వుల్ని చూపుతూ, యువతీయువకుల హాసకేళీవిలాసములకు తావొసగిన తమ ప్రతిభ తగలడ్తూంది అని కాచికాచి కండ్లెఱ్ఱబారిన విద్యుద్దీపాలు.

అయ్యో! ఎంత జాలిగొలుపుతూంది ఈకాళరాత్రి!

* * *

నిముషానికో మార్పుచెందుతూ నిలబడినపాటున నీరుగట్టించే నీలాంబరధారణం.

వల్లటి రూపుపొందుతేనే గానీ మా కాంతి బయల్పడదు అని సమయానికెదురుచూసే స్వార్థపరుల్లా చుక్కలు.


ఆహారవిజ్ఞానం
ఆర్ష గ్రంథాల్లోంచి
క్రోడీకరించి వ్రాసిన
—: ఉత్తమగ్రంథం :—
డా. ఆచంట లక్ష్మీపతిగారు
ఇంకా ఇతర ప్రముఖులు
విశేషంగా ప్రశంసించిన
ఈ గ్రంథాన్ని
వైద్యులు—వైద్యవిద్యార్థులు
ఆరోగ్యాభిలాషులు
— విధాయకంగా చదవాలి —
వెల రు. 2—0—0.
కర్త:
డాక్టర్:
మల్లాది రామమూర్తిశాస్త్రి.
పుస్తకాలకు:
వంగల అచ్యుతరామయ్య.
భీమవరం—ప. గోదావరి.


నేనసలు వింతజీవినని విర్రవీగిన వెర్రిప్రాణులు నన్నుచూచేగా అంటూంది ప్రకృతి.

పగలెందరు గోలపెట్టినా, రాత్రి నాకే అవకాశమొచ్చినందుకు ఆనందం! అంటూ అరుస్తూంది ఆపక్షి.

నన్నెందరు ఎన్నివిధాల వుపయోగించుకున్న మలినురాలనుగాను. మూర్ఖులై నన్ను తెలియక వర్తించేమూఢుల్ని చూస్తూంది అని గొంతుఛేస్తూపోతూ నదీసుందరి, ఆత్మబంధువులతో చెప్పుకుంటూంది కబుర్లు.

అనాధజీవులలా అన్నంలేక అవస్థపడుతూంటే మరణదృశ్యాలు చూపుతూ దోబూచులాడ్తూంది ప్రకృతి.

దూరాన్న మా సంచారంమాని భ్రమపడి, భయపడి తమజోలికిరాని మానవుల్నిచూచి విర్రవీగుతున్నారు పెద్దన్నలు.

క్షణం కోరూపు నాలోవుందిగాని నీలోలేదని నిశ్శబ్దంగా పోరాడుతూంది నానీడ.

మేముంటే భయంలేదనే మీకు ఇప్పుడనేకభావాలు పుట్టిస్తాం. అనేకరూపాలు పొందుతాం. కానీ మాజీవితం ఎప్పుడూ యింతే! అంటున్నాయి విద్యుద్దీపాలు. ఆహా! ఈకాళరాత్రి ఎంతవిచిత్రంగావుంది!

* * *

నిర్మల నీలిరంగు చీరపైన బంగారు పిందెల అంచులతో మధ్య మాణిక్యరాశితో నలరుచూ నిశ్శబ్ద సంగీతాల్ని ఒలికిస్తూంది రజనీదేవి దివ్యమోహనాకారము.

ఆనందమయసమయ మిదే అంటూ సపరివారంగా బయలుదేరే ఆమె రాకకు ధన్యతగాంచే భాగ్యమబ్బుతూంది అంటూ పాడ్తున్నాయి పక్షులు వైతాళికుల్లాగ.

సుందరమైన నడలతో కాళ్లకు గజ్జెలు కట్టి, మృదంగ శబ్దాన్వయింపులతో ఎదురొచ్చి ఆహ్వానమిస్తూంది నదీకన్య.

సుమధుర సువాసన సంభరిత మందమలయ మారుతవీచికలు నాసొంతధనమనే ప్రకృతి.

అన్యతలంపు మాకేలా? అని యోగీశ్వర ఆకృతిలో వున్నాయి వృక్షాలు.

ఆకలిబాధ, అవస్థలను సహింపచేసి హాయిగ పాత్రిళ్ళలోనుంచి జోలపాటల పాడుతూంటే నిద్రపోయే అభాగ్యజీవులు.

దూరాన్న మా కాంతి ప్రకాశింపచేయగలిగే అవకాశమొచ్చిందే అని పెద్దన్నలు ఆనందపడుతున్నారు.

మహాదానందంతో "మీకు ఆహ్వానసమయాల్లో, మందిరానికి తోరణాలు మాకాంతులు అంటున్నాయి విద్యుద్దీపాలు. వింతరూపలైనా వికారరూపం గాక నా ఆత్మలో మైలని తుడిచేస్తూంది నానీడ.

తొందరెందుకు? ఆనందించు అని బలవంతపెట్టే ప్రియమిత్రుడిలా బోధించుతూంది ఆకాశవాణి.

నాఆత్మ ఆనందకందళితమై ఊగిపోయింది.

ఎంత ఆనందకరమైనది ఈకాళరాత్రి!

—'భమిడిపాటి'

Printed at the Andhrabhumi Printing Works, 36 Mukatal Street. Vepery P.O, Madras.
Editor & Publisher: Andra Seshagiri Rao. B.A.